**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు శుక్రవారం 26-09-2025 సంపుటి : 11 సంచిక : 227 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# తప్పు చేయను..తప్పులు చేసేవారిని వదలను

రాజకీయ ముసుగులో నేరాలు సహించేది లేదు
గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులే
తనతో సహా అందరిపైనా రకరకాల కేసులతో వేధింపులు
వైకాపా అరాచకానికి పరాకాష్టగా నాటి పాలన
సింగపూర్ వారిని కూడా బెదిరించిన ఘనులు
రాష్ట్రం నుంచి పరిశ్రమను తరలించిన గల్లా జయదేవ్
రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణకు పెద్దపీట
డ్రోన్లు, సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ
ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు కావాలి
అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చలో సిఎం చంద్రబాబు



అమరావతి,సెప్టెంబర్25: తను ఎలాంటి తప్పు చేయనని, తప్పు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేస్తూ నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. డ్రోన్లు, సిసి కెమెరాలతో రాష్ట్రం మొత్తం డేగకన్నుతో పరిశీలిస్తున్నామని, ఎవరు కూడా తప్పులు చేసి ఇక తప్పించుకోలేరని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు- సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ-స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ మండపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు- తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు . గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారని.. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.సింగపూర్ ప్రభుత్వం ప్రపంచంలోనే అంత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు-గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడి ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను ఫ్రీగా చేసి ఇచ్చిందని.. అలాంటి వాళ్లను వీళ్లు భయపెట్టా రంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని..కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంతవరకూ చూడలేదని.. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని... వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపారు. వాహనాలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నారని.. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు.

# దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం : ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, సెప్టెంబర్25: ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఇది ఆవిష్కరణ, సమైక్యత, అంతర్జాతీయాకరణపై దృష్టిపెడుతూ.. విదేశీ కొనుగోలుదారులు, దేశీయ కొనుగో లుదారులను ఆకర్షిస్తుందని పేర్కొన్నారు.

# రాజకీయాల్లోకి వచ్చాక మార్పు వచ్చింది..

## లోకేశ్ కీలక వ్యాఖ్యలు..

అమరావతి: మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ సభలో ప్రసంగించారు. 150 రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి పూర్తి చేయడం ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. తమ కుటుంబానికి 3 తరాలు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాన్ని ప్రజలు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు.రాజకీయాల్లోకి వచ్చాక తనలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు మంత్రి లోకేశ్. గతంలో తనని ఎక్కడ పోటీ చేస్తావని చంద్రబాబు అడిగారని.. మంగళగిరి అని చెప్పి చివరకు ఓడిపోయా అని గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో ఆయన చాలా అవమానపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజల్లో కసితీరా పనిచేసి తిరిగి అక్కడే గెలిచానని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేగా గెలిచాక తనకు ఏ శాఖ కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగితే.. విద్యాశాఖ కావాలని చెప్పినట్లు లోకేశ్ పేర్కొన్నారు. యూనియన్‌లు ఉంటాయి, ఇబ్బందులు ఉంటాయని అన్నారని.. అయినా అదే శాఖ కావాలని కోరినట్లు చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ వంటి దేశాలకు అధ్యాయనానికి పంపాలని ఈ సందర్భంగా లోకేశ్ సూచించారు.అప్పుడు వారి నుంచి మనం ఏం నేర్చుకోవచ్చనే కోరిక విద్యార్థులతో పాటు అందరికీ ఉంటుందని లోకేశ్ స్పష్టం చేశారు. డీఎస్సీలో 15,941 మంది అభ్యర్థులు టీచర్లుగా ఎంపికైనట్లు




తెలిపారు. టీచర్లుగా నియమితులైన వాళ్లల్లో 7,955 మంది మహిళలు, 7,986 మంది పురుషులు ఉన్నారని చెప్పుకొచ్చారు. పురుషులతో సమానంగా దాదాపు 50 శాతం మంది మహిళలు ఎంపిక కావడం ఈ మెగా డీఎస్సీ విశిష్టత అని లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ ఉత్సవ్ సభకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుంచి బయలుదేరారు. మొత్తం 7 ప్రత్యేకమై బస్సులో సభా ప్రాంగణానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో కాసేపు బస్సు డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. జిల్లాల వారీగా నేతలకు బస్సులు కేటాయింపు చేశారు. అనంతరం సభా ప్రాంగణానికి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఉత్సాహ ధ్వనుల మధ్య సభ ప్రారంభమైంది. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు సీఎం నియామక పత్రాలు అందజేయనున్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు తన మాట నిలబెట్టుకున్నారని టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.1994 నుంచి 2025 మధ్య 14 డీఎస్సీలను సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో నిర్వహించారు. దీంతో 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు దక్కించుకున్నాయి. 2025 ఏడాదిలో మెగా డీఎస్సీ ప్రక్రియను 150 రోజుల్లో మంత్రి నారా లోకేష్ పూర్తి చేశారు. 106 కేసులతో మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు యత్నించినా అడ్డంకులను అధిగమించి డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టడంపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబసభ్యులతో కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలివచ్చారు.



# వ్యక్తిగత విచారణకు హాజరుకావాలి..

## జగన్‌కు సీబీఐ కోర్టు ఆదేశం

గుంటూరు: యూరప్ పర్యటనకు అనుమతి ఇవ్వాలని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సీబీఐ కోర్టులో మరోసారి పిటిషన్ దాఖలు చేశారు. అక్టోబర్ నెలలో 1 నుంచి 30 తేదీలోపు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోర్టును కోరారు. అక్టోబర్ నెలలో 15 రోజుల్లో యూరప్ వెళ్లి రావాలని పేర్కొన్నారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం జగన్ యూరప్ పర్యటనకు అనుమతి ఇచ్చింది.అలాగే.. యూరప్ పర్యటన తరువాత సీబీఐ కోర్ట్ ముందు హాజరు కావాలని ఆదేశించింది. నవంబర్ 1 నుంచి 14 లోపు కచ్చితంగా వ్యక్తగతంగా సీబీఐ కోర్ట్ ముందు హాజరు కావాలని తేల్చి చెప్పింది. చాలా ఏళ్ల తరువాత జగన్‌ను వ్యక్తగతంగా విచారణకు రావాలని సీబీఐ కోర్టు ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది.గత ఏడాది ఎన్నికల అనంతరం తన పిల్లల ఉన్నత చదువుల కోసం యూరప్ వెళ్లేందుకు అనుమతి కోరుతూ జగన్ సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అప్పుడు కోర్టు అనుమతికి నిరాకరించడంతో పర్యటన వాయిదా పడింది. దీంతో జగన్ తాజాగా మరోసారి పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సీబీఐ కోర్టు పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

రప్పా..రప్పా అంటూ చేస్తున్న వ్యాఖ్యలు దుర్మార్గం
సంఖ్యాబలం లేకుండా విపక్షహోదా ఎలా కోరుతారు
ఎన్టీఆర్ హయాం నుంచి రాజకీయాల్లో ఉన్నాం
ఇలాంటి దుస్థితి గతంలో ఎప్పుడూ చూడలేదు
అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవేదన




అమరావతి,సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ):వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న 'రప్పా రప్పా' డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు. వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హోదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హోదాను స్వయంగా వదులుకున్నారని గుర్తు చేశారు. జగన్ మాత్రం సంఖ్యాబలం లేకున్నా ప్రతిపక్ష హోదా అడగటమేంటని ప్రశ్నించారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ వేవే వస్తాం మీా అంతుచూస్తాం, పీకలు కోస్తాం... రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.... ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరాగాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు- ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, (మిగతా 7 లో)

# సంపాదకీయం

శుక్రవారం 26-09-2025

## మోడీకి మినహాయింపు ఇచ్చేసినట్టేనా

ఎన్నో ఆశలు, మరెన్నో ఆకాంక్షల మధ్య దేశ ప్రజలు 2014లో మోడీకి తొలిసారిగా ప్రధాని అవకాశం ఇచ్చారు. మోడీ వేవ్ ఏ రేంజ్ లో ఉందంటే.. ఆయన ధాటికి ఎన్నో రాజకీయ వటవృక్షాలు కూలిపోయాయి. బీజేపీకి ఏమాత్రం పట్టులేని ప్రాంతాల్లో కూడా మోడీ గాలి వీచింది. అంతకుముందు పన్నెండేళ్ల పాటు గుజరాత్ సీఎంగా ఆ రాష్ట్రంలో తిరుగులేని రాజకీయం చేసిన మోడీ.. అదే ఒరవడిని ఢిల్లీ వచ్చాకా కొనసాగించారు. రాజకీయ జీవితంలో ఓటమన్నదే ఎరుగని తిరుగులేని నేతగా పేరు తెచ్చుకున్నారు. మోడీ తెచ్చిన ఊపుతో దేశంలో పలు రాష్ట్రాల్లో బీజేపీ జెండా రెపరెపలాడింది. దశాబ్దాలుగా బీజేపీకి ప్రాతినిధ్యమే లేని రాష్ట్రాల్లో కూడా అధికార పీఠం దక్కడంతో.. బీజేపీలో నమో జపం కూడా ఎక్కువైపోయింది. మోహన్ భగవత్ 75 ఏళ్లకు రిటైర్మెంట్ పై చేసిన వ్యాఖ్యల గురించి పెద్ద చర్చ జరిగింది. ఇప్పుడు రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై అంతకంటే ఎక్కువ చర్చ జరుగుతోంది. ఎందుకంటే సమీప భవిష్యత్తుపై భరోసా లేని రాజకీయం నడుస్తున్న ఈరోజుల్లో ఏకంగా 2047 దాకా మోడీనే దేశానికి ప్రధానిగా ఉంటారన్న రాజ్‌నాథ్ వ్యాఖ్యలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ అంశంపై ప్రాక్టికల్ పాజిబులిటీ గురించి ఎలాగో అభిప్రాయాలు వస్తున్నాయి. అప్పటిదాకా ఉండేదెవరు, ఊడేదెవరూ అనే కామెంట్లు ముందే వచ్చాయి. ఇంకా అప్పటిదాకా బీజేపీనే గెలుస్తూ ఉంటుందా అనేది మరో అభిప్రాయం. ఈ మాత్రం రాజ్‌నాథ్ సింగ్ కు తెలియదనుకోలేదం. కానీ ఆయన వ్యాఖ్యల్లో ఆంతర్యాన్ని అర్థం చేసుకోవాలంటున్నారు విశ్లేషకులు. బీజేపీలో మోడీకి ఎలాంటి స్థానం ఉందో చెప్పడమే రాజ్‌నాథ్ ప్రధాన ఉద్దేశం. కనీసం మరో పదేళ్ల దాకా బీజేపీలో నాయకత్వం గురించిన చర్చకు ఆస్కారం లేదన్నట్టుగా రాజ్‌నాథ్ సంకేతాలిచ్చారు. ఇదే విషయాన్ని గతంలో ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ కూడా పరోక్షంగా చెప్పారు. మోడీని ఉద్దేశించి తాను రిటైర్మెంట్ వ్యాఖ్యలు చేయలేదని వివరణ కూడా ఇచ్చారు. అప్పుడు మోహన్ భగవత్, ఇప్పుడు రాజ్‌నాథ్ చేసిన వ్యాఖ్యల్ని పరిశీలిస్తే.. పార్టీ పరంగా, ఆరెస్సెస్ పరంగా మోడీకి రిటైర్మెంట్ నుంచి మినహాయింపు వచ్చేసిందని చెప్పుకోవచ్చు. 1980 నుంచి తనకు మోదీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని రాజ్‌నాథ్ గుర్తుచేసుకున్నారు. ప్రజలతో సులభంగా కలిసిపోయే అరుదైన సామర్థ్యం మోదీ సొంతమని ప్రశంసించారు. ఎంతటి సంక్లిష్ట సమస్యలనైనా సులువుగా పరిష్కరించగలరని, క్లిష్టమైన సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారని కొనియాడారు. అంతర్జాతీయ సమస్యలపై కూడా ప్రపంచ దేశాల నాయకులు మోదీ సలహాలు తీసుకుంటారని తెలిపారు. ఇందరు ప్రపంచ నాయకుల నుంచి పుట్టినరోజు శుభాకాంక్షలు అందుకున్న మరో ప్రధానిని తాను చూడలేదని అన్నారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రభుత్వం స్పందించిన తీరు, 'ఆపరేషన్ సిందూర్'కు సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం మోదీ వ్యవహార శైలికి నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. 2013లో మోదీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించే సమయంలో సీనియర్ నేత ఎల్.కె. అద్వానీని అగౌరవపరచలేదని, ఆనాడు దేశ ప్రజలే మోదీ నాయకత్వాన్ని కోరుకున్నారని ఆయన పేర్కొన్నారు. రాజ్‌నాథ్ వ్యాఖ్యలు అనుకోకుండా చేసినవి కాదనే వాదన కూడా లేకపోలేదు. ఎందుకంటే కొద్దిరోజుల ముందే.. 2047 గురించి, వికసిత్ భారత్ లక్ష్యం గురించి స్వయంగా మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ కల సాకారం కోసం 2047 వరకు నిరంతరం శ్రమించే బాధ్యతను దేవుడు తన మీద పెట్టాడని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా టీవీ సలాం ఇండియా షోలో ఆయన మాట్లాడారు. దేవుడు తననో ప్రత్యేక కార్యం మీద పంపాడని తనకు అనిపిస్తోందన్నారు. దేవుడు తనకు దారిచూపించడమే కాకుండా శక్తినిచ్చాడని, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యం నెరవేర్చే వరకు దేవుడు తనను పైకి పిలవడని విశ్వాసం ఉందని చెప్పారు. ఈ భూమ్మీద ఇంకా తాను ఎక్కాల్సిన మెట్లేవీ లేవన్నారు. ప్రస్తుతం 74 ఏళ్ల వయసున్న మోదీ ఈ వ్యాఖ్యల ద్వారా మరో రెండు దశాబ్దాలు దేశ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటానని పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 400 సీట్ల నినాదం బీజేపీది కాదని, జనం నుంచి వచ్చిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు చూస్తే.. దీనికి కొనసాగింపుగానే ఇప్పుడు రాజ్‌నాథ్ మాట్లాడారనుకోవటానికి అవకాశం కనిపిస్తోంది. మోడీ నాయకత్వానికి కేవలం బీజేపీ, ఆరెస్సెస్ నుంచే కాదు దేశ ప్రజల నుంచి కూడా పెద్దగా అభ్యంతరాల్లేవంటే అతిశయోక్తి కాదు. అందుకు కావాల్సినట్టుగా గత పదకొండేళ్లుగా మోడీ రంగం సిద్ధం చేసుకున్నారు. అత్యంత సాధారణ జీవితం నుంచి.. దేశంలోనే అత్యంత ఉన్నతమైన ప్రధాని పదవి చేపట్టిన ఘనత నరేంద్ర మోడీ సొంతం. మోడీ.. ఎన్నో విషయాల్లో తన ప్రత్యేకత చూపించారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నేతలు నడుచుకోక తప్పదు. కానీ చాలా కొద్ది మంది నేతలు మాత్రమే తమ మాట ప్రజలే వినేలా చేయగలరు. స్వతంత్ర భారత చరిత్రలో అలాంటి నేతలు అతికొద్ది మందే ఉన్నారు. అలాంటి వారిలో మోడీ కూడా ఒకరని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అంతగా ఆయన దేశప్రజలతో కనెక్ట్ అయ్యారు. ప్రధానిగా పరిపాలనపై కూడా మోడీ తనదైన ముద్ర వేశారు. అవినీతికి తావిచ్చేది లేదని అధికార బాధ్యతలు చేపట్టిన తొలిరోజే కార్యదర్శులకు స్పష్టం చేశారు. అన్నట్టుగానే చాలావరకు కేంద్ర పథకాల్లో నిధులు వృథాను అరికట్టారనే పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో రాష్ట్రాలను లెక్కలడిగి ముఖ్యమంత్రుల్ని చిన్నబుచ్చారనే విమర్శలూ ఎదుర్కొన్నారు. పైకి టీమిండియా అని చెబుతూ.. పెద్దన్న పాత్రే పోషిస్తున్నారని బీజేపీయేతర సీఎంలు మోడీ గురించి ఎన్ని విమర్శలు చేసినా.. ప్రజలు మాత్రం నమ్మలేదు. మోడీ నిజాయతీపరుడు, ఆయన ఏం చేసినా పేదల మంచి కోసమే చేస్తారని గట్టిగా విశ్వసించారు.

# తెలంగాణ వీర వనిత మన చాకలి ఐలమ్మ



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

**-దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగిన ఐలమ్మ**

**-నేడు ఆమె జయంతి**

చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మ గా గుర్తింపు పొందిన తెలంగాణా వీరవనిత. వీరు 1919లో జన్మించి 10 సెప్టెంబరు 1985లో పరమపదించారు. 1919 లో వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామం లో ఓరుగంటి మల్లమ్మ, సాయిలు కు నాలోగో సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. పాలకుర్తి కి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు ,ఇద్దరు కుమార్తెలు . ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ. అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా'అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి ఆఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది. పండించిన పంటనాది. తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రె?తాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది. అందులో నాలుగు ఎకరాలు సాగుచేశారు. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకక అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. కేసులో అగ్రనాయకులతో పాటు అయిలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది. అయిలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్‌ముఖ్ పట్వారిని పిలిపించుకొని, అయిలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, వండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్‌ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఐలమ్మకు అనుకూలంగా తీర్పువచ్చింది. రజాకార్ల ఉపసేనాధిపతి అయిన దేశ్‌ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు. ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు. 'ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధె?ర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలు కొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన అయిలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది.

# అరికెపూడి గాంధీ ఆక్రమణలపై చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 25, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో గులాబీ పార్టీ గుర్తు మీద 2023 లో జరిగిన ఎన్నికల్లో అరికెపూడి గాంధీ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు ఎన్నికల కూడా ఆయన విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లోను ఆయన ఎమ్మెల్యేగా గెలుపును సందం చేసుకున్నారు. మొత్తంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం పార్టీ గుర్తు మీద పోటీ చేసి గెలిచారు. అనంతరం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో 2016లో ఆయన గులాబీ పార్టీలో చేరారు. అప్పట్లో ఆయన చేరికను కెసిఆర్ రాజకీయ పునరేకి కరణ గా పేర్కొన్నారు. ఇక 2023 లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీ? ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈయనకు ప్రజాప్రతిల కమిటీ చైర్మన్ పదవి ఇచ్చింది. అతడికి ఆ పదవిని ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి తప్పు పట్టింది. ఆ తర్వాత గులాబీ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, గాంధీ మధ్య మాటల యుద్ధం సాగింది. ఒకానొక దశలో ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు పరస్పరం దాడులకు పాల్పడతాం అన్నట్టుగా సంకేతాలు కూడా ఇచ్చారు. ఇరువురికి చెందిన అనుచరులు రచ్చ రచ్చ చేశారు. అప్పట్లో ఈ రెండు వర్గాల మధ్య జరిగిన సంఘటనలు హైదరాబాద్ లో సంచలనం సృష్టించాయి. కాంగ్రెస్ పార్టీకి గాంధీ దగ్గర కావడం వెనుక చాలా కారణాలు ఉన్నాయని అప్పట్లో భారత రాష్ట్ర సమితి ఆరోపించింది. ఇప్పుడిక సరికొత్త విషయాన్ని బయటపెట్టింది. గులాబీ పార్టీ నేత లక్ష్మారెడ్డి కీలక ఆధారాలను సేకరించి ఏకంగా రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానంలో ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో సర్వేనెంబర్ 307 లోని 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గాంధీకి అక్రమంగా బదిలీ చేశారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నెంబర్ 307 లో సీలింగ్ కింద ప్రభుత్వ భూమి ఉంది. మిగిలిన ప్రైవేట్ భూమిలో ఇప్పటికే కొంతమంది పూర్తిగా ఇండ్లు నిర్మించుకున్నారు. అక్కడ ఎటువంటి ప్రవేట్ భూమి లేదని.. అయితే తమ పేరు మీద ఉన్న 11 ఎకరాలు ఎప్పుడో అమ్మేసి వెళ్లిపోయిన జాహేద్ బేగం, షేక్ ఇమామ్, ఇషాన్ అమీన్ అనే వ్యక్తులను తీసుకొచ్చి.. వారి భూమిని గాంధీ కొన్నట్టుగా చూస్తూ మోసానికి తెర లేపారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. వాస్తవానికి ఆ ముగ్గురి వద్ద ఎటువంటి భూమి లేదని.. అక్రమంగా రిజిస్ట్రేషన్ లు చేయించి 11 ఎకరాల భూమిని స్వాహా చేయడానికి పథకం రూపొందించారని లక్ష్మారెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ 11 ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిందని.. ఇందులో అక్రమంగా చేర్చిన వారి పేర్లను తొలగించాలని.. ఆర్డీఓ సర్టిపై చేసిన నాలా ప్రొసీడింగ్స్ రద్దు చేయాలని.. ఆ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణానికి చేపడుతున్న ప్రణాళికలను అడ్డుకోవాలని ఆయన కోరారు.. లక్ష్మారెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ లో ఎమ్మెల్యే గాంధీ, ఆయన భార్య శ్యామల దేవి, కుమార్తె నందిత, ఏడుగురు ప్రవేట్ వ్యక్తులు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన ధర్మాసనం భూ బదిలీపై కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేయాలని.. ఒకవేళ ఆయన గనుక స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని పేర్కొంది. ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసే విషయమైతే.. తమ పిటిషన్ వెనక్కి తీసుకుంటామని.. లక్ష్మణ్ రెడ్డి తరఫున న్యాయవాది పేర్కొన్నారు. దానికి న్యాయవాది అనుమతులు జారీ చేస్తూ.. ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో లక్ష్మారెడ్డి కోర్టును ఆశ్రయించే పనిలో ఉన్నారు. ఒకవేళ అదే జరిగితే ఈ భూ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది.

# తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీలు.. బీసీ ఓటు బ్యాంకే లక్ష్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 25, తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం కొత్త పార్టీల అంశం చర్చనీయాంశమైంది. మాజీ బీఆర్ఎస్ నాయకురాలు కవిత ఆలోచనతో పాటు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు రంగప్రవేశం, తీన్ మార్ మల్లన్న పార్టీ ప్రకటన వంటివి ఈ వేడికి కారణమయ్యాయి. ఈ కొత్త పార్టీలన్నింటిలో ముఖ్యంగా ప్రస్తావనకు వస్తున్న అంశం 'బీసీ ఓటు బ్యాంకు'.కొత్త పార్టీల ఉద్దేశ్యం.. బీసీ వర్గాల ఆకాంక్షలు

ఈ కొత్త రాజకీయ ప్రయత్నాల్లో ముఖ్య ఉద్దేశ్యం బీసీ వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడం. బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు గారు కూడా ఒక బీసీ కేంద్రీకృత పార్టీ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. దీనిలక్ష్యం బీసీ వర్గాల మద్దతును కూడగట్టడం, వారి సమస్యలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై దృష్టి సారించడంపై ఫోకస్ చేశారు..ఇప్పటికే టీన్ మార్ మల్లన్న 'టీఆర్పీ' పేరుతో బీసీ పార్టీని ప్రారంభించారు. ఇప్పుడు చిరంజీవులు గారి పార్టీ వస్తే, అది కూడా అదే వర్గాన్ని లక్ష్యంగా చేసుకుంటుంది. × ప్రధాన ప్రశ్నలు ఉ రాజకీయ ప్రభావంకొత్త పార్టీలు పుట్టుకొస్తున్నప్పటికీ, వాటి దీర్ఘకాలిక ప్రభావంపై కొన్ని కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. × పార్టీల మధ్య భిన్నత్వంతీన్ మార్ మల్లన్న పార్టీ, చిరంజీవులు గారి ఆలోచనలో ఉన్న పార్టీ? ఈ రెండూ బీసీ కేంద్రీకృతమైనప్పటికీ, అవి విధానాలు, నాయకత్వం లేదా కార్యాచరణలో ఏ విధంగా భిన్నంగా ఉంటాయనేది కీలక అంశం. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనుభవం ఒక పార్టీకి బలం కావచ్చు, అదే సమయంలో మల్లన్నకున్న ప్రజాకర్షణ ఇంకో పార్టీకి బలంగా మారవచ్చు. ×ఎన్నికల్లో ప్రభావంరాబోయే ఎన్నికల్లో ఈ కొత్త పార్టీల ప్రభావం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరం. రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం ప్రకారం, ఆకస్మికంగా లేదా ఒకే వర్గాన్ని ఆకర్షించడానికి మాత్రమే ప్రారంభించే పార్టీలు దీర్ఘకాలంలో పెద్దగా ప్రభావం చూపలేవు. స్థిరమైన ఓటు బ్యాంకు కలిగిన ప్రధాన పార్టీలపై కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బి.జె.పి వంటివి వాటిని ఈ కొత్త పార్టీలు తక్షణం పెద్దగా దెబ్బ తీయలేకపోవచ్చు. కొత్త పార్టీలు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ప్రభావాన్ని చూపవచ్చు, లేదా అవి ప్రధానంగా ఓట్లను చీల్చే శక్తిగా మాత్రమే మిగిలిపోయే అవకాశం ఉంది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు పార్టీ లాంచ్ సమయం, పేరు ఇంకా ఖరారు కానప్పటికీ, ఈ ప్రయత్నాలు తెలంగాణ రాజకీయాల్లో బీసీ సాధికారత చర్చను మరింత ముందుకు తీసుకుపోతున్నాయి. అయితే కేవలం ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని స్థాపించే పార్టీలు, ఒక బలమైన సిద్ధాంతం, స్థిరమైన క్యాడర్, సమగ్రమైన ఆర్థిక వనరులు లేకుండా, నిలదొక్కుకోవడం కష్టం. ఈ కొత్త ప్రయత్నాలు కేవలం 'తాత్కాలికమేనా' లేక 'కొత్త సమీకరణాలకు' దారితీస్తాయా అన్నది రాబోయే నెలల్లో పార్టీల కార్యాచరణ, ప్రజల స్పందనపై ఆధారపడి ఉంటుంది.

# కాత్యాయనీ దేవి అలంకరణలో అమ్మవారు

**-- నవరాత్రుల్లో అనేక రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారు**

కమాన్ పూర్ సెప్టెంబర్ 25, దేశమంతటా శరన్నవరాత్రి ఉత్సవములు దేవి ఆలయాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం శ్రీ మహాలక్ష్మి కాత్యాయనీ దేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. నవ దుర్గలలో ఆరవ అవతారం శ్రీ కాత్యాయని దేవి మాత. కోశ అనే ఒక ఋషి పార్వతీదేవి తనకి కూతురుగా జన్మించాలంటూ ఘోర తపస్సు చేయగా ఆ రుషి కూతురుగా కాత్యాయని దేవి జన్మించింది. అందువలననే ఈ దేవి మాతకు కాత్యాయని అనే పేరు వచ్చింది. ఈ అవతారంలో దర్శనం ఇచ్చే ఆలయం కర్ణాటక రాష్ట్రంలో ఉంది. కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ ఆధ్వర్యంలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీ, క్రాస్ రోడ్ వద్ద తోట వీరయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు.

నవరాత్రి ఉత్సవం యొక్క విశిష్టత : శారదారాధ్యా శరదృతువులో ఆరాధింపబడే తల్లి శరదృతువులో ప్రకృతిలో వచ్చే మార్పులు కొన్ని రోగాలకు కారణమవుతాయి. కొన్ని బాధలు కూడా కలిగిస్తాయి. కొన్ని వైపరీత్యాలు కూడా కనిపిస్తూ ఉంటాయి. అది ప్రకృతిలో వచ్చే పరిణామం. వాటిని యమ దంష్ట్రికలు అంటారు. వాటి బాధ రాకుండా ప్రకృతిని, ప్రకృతిలోని జీవులనూ కాపాడడానికై ప్రకృతికి కూడా నియామకురాలైన పరాశక్తిని ఆరాధిస్తారు. ప్రకృతి క్షేమానికై, ప్రజా క్షేమానికై ఋషులు ఏర్పరచిన ఒక చక్కని పద్ధతి. శరన్నవరాత్రులలో అమ్మవారి ఆరాధన ఒక్కొక్కరూ ఒక్కొక్క పద్ధతిలో ఆరాధిస్తుంటారు. కొందరు యజ్ఞాల రూపంలో హోమాలు చేస్తారు. కొంతమంది స్తోత్ర పారాయణలు చేస్తారు. కొంతమంది జపం చేస్తారు. కొంతమంది కలశం వంటివి స్థాపన చేసి తొమ్మిదిరోజులూ రెండుపూటలా పూజ చేస్తారు. వీటికి రకరకాల విధానాలున్నాయి. వారి వారి శక్త్యనుసారం పూజిస్తుంటారు. కొందరు శ్రీవిద్యారూపంగా శ్రీచక్రం, కొంతమంది చండీదేవతను, దుర్గాదేవిని ఆరాధన చేస్తుంటారు. ఏదైనా ఒకే దేవిని వారి వారి పద్ధతులలో కొలుస్తారు. అయితే ఒకే తల్లి అనేక రూపాలతో ఉన్నది అనే భావం తెలియడం కోసమే నవరాత్రులలో కొన్ని ఆలయాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారంలో అలంకరించి పూజిస్తుంటారు.

## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు.

జమ్మికుంట, గురువారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, డిసిసి అధ్యక్షులు సత్యనారాయణ, హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు, ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా దేశిని కోటి, సుంకరి రమేష్ . ఎర్రం సతీష్ రెడ్డి. పరశురాం. సాయిని రవి. మాట్లాడుతూ జూన్ నెలలో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ ఇన్చార్జి ఒడితల ప్రణవ బాబు, జమ్మికుంట పట్టణంలో ఎన్ని నిధులు అవసరమో ఎక్కడెక్కడ నిధులు అవసరమో లొకేషన్స్ స్వీకరించి మా ప్రాంత నాయకులను మాజీ కౌన్సిలర్లను అడిగి తెలుసుకుని మన కరీంనగర్ జిల్లా మంత్రివర్యులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సహకారం తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వద్దకు వెళ్లి జమ్మికుంట పట్టణానికి 15 కోట్లు నిధులు మరియు హుజురాబాద్ పట్టణానికి 15 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు, తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మారపల్లి బిక్షపతి .ఎలగందుల సరూప -శ్రీహరి. దేశిని రాధా- సదానందం. శ్రీపతి నరేష్, పిట్టల శ్వేత -రమేష్. కుదాడి తిరుపతి కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్, పంజాల అజయ్, చిన్నింటి నాగేందర్, దొడ్డి సదానందం, మైస రమేష్, పాతకాల రమేష్, సతీష్, ప్రవీణ్, లింగారావ్, నరసయ్య, సునీల్,, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు..

## గొప్ప మానవతావాది దీన్ దయాళ్

**అంత్యోదయ సిద్ధాంతకర్త**

**పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి**

**అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసిన కేంద్ర మంత్రి**

కరీంనగర్ )కొందరు మరణించే వరకు జీవిస్తారు. కొందరు మరణించాక కూడా జీవిస్తూనే ఉంటారు. రెండో కోవకు చెందిన గొప్ప వ్యక్తి మానవతావాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ. నవజ్వోల భారత మహానాయకుడు. మహోన్నతమైన ఈ శతాబ్దపు రుషి. గొప్ప రచయిత. పాత్రికేయుడు. రాజనీతిజు&ఝుడు. ఏకాత్మతా మానవతా సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహోన్నతుడు. అని శ్లాఘించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. ఈరోజు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. అనంతరం దీన్ దయాళ్ సేవలను స్మరిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ దేశంలో భోజనం లేకుండా ఏ ఒక్కరూ అలమటించకూడదనే ఉద్దేశంతో అంత్యోదయ సిద్ధాంతాన్ని తీసుకొచ్చిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ.

# అసెంబ్లీ స్వపక్షంలో విపక్షం

విజయవాడ, సెప్టెంబర్ 25,ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలలో కూటమి లో మిత్ర పక్షాలుగా ఉన్న టీడీపీ, జనసేన ల మధ్య మాటల యుద్ధం సాగుతుంది. అయితే ప్రజా సమస్యలపైనే ప్రశ్నిస్తున్నామని వారు చెబుతున్నప్పటికీ ఎక్కడో తేడా కనపడుతుందే అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఈ వర్షాకాల సమావేశాల్లో విచిత్రమైన పరిస్థితి అసెంబ్లీ సమావేశాల్లో చూడాల్సి వస్తుంది. కొన్ని అంశాలపై జనసేన మంత్రులను టీడీపీ ఎమ్మెల్యేలు ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించాలని చూస్తుంటే, జనసేన ఎమ్మెల్యేలు కూడా తామేమీ తక్కువ తినలేదంటూ టీడీపీ మంత్రులు ఇబ్బంది పడే ప్రశ్నలను వేస్తున్నారు. ఫలితంగా ఈ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది.అసెంబ్లీ సమావేశాల్లో జనసేన లబ టీడీపీ అన్నట్లుగా చర్చలు నడుస్తున్నాయి. తొలుత టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు ఇటీవల పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇబ్బంది పడే విధంగా ప్రశ్నలు వేశారు. తాము కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి సమస్యను చెప్పుకుంటే ఉప ముఖ్యమంత్రి ఆదేశాలుండాలని చెబుతున్నారని ఆయన అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సక్రమంగా పనిచేయడం లేదని పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ శాఖపై బొండా ఉమామహేశ్వరరావు నిందలు వేసేందుకు ప్రయత్నించారు. ఇక మరో సీనియర్ సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరినే అనుసరిస్తుందని పరోక్ష వ్యాఖ్యలు చేసి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. రహదారులు బాగాలేవని.. తాజాగా తాడేపల్లి గూడెం నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టీడీపీ మంత్రులు నిర్వహిస్తున్న శాఖపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని, కాంట్రాక్టరును అడిగితే గతంలో పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లిస్తే తాము రోడ్ల మరమ్మతులు చేపడతామని అన్నారని, అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని చెప్పుకుంటున్న మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. అంటే జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రాష్ట్రంలో రహదారులు బాగా లేవని



అసెంబ్లీ సాక్షిగా పరోక్షంగా అనడంతో ప్రభుత్వం కూడా ఇరుకునపడిన పరిస్థితి ఏర్పడింది. కానీ ఇవి యధాలాపంగానే జరిగాయా? లేక ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికి ఇటువంటి అంశాలు లేవనెత్తుతున్నారా? అన్నది తెలియాల్సి ఉంది.

ఏ రాష్ట్రమైనా శాసనసభ సమావేశాలు హాట్ హాట్ గా సాగుతాయి. కానీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం దానికి విరుద్ధంగా శాసనమండలి సమావేశాలు వాడి వేడిగా జరుగుతున్నాయి. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమైన చర్చ జరిగే సమయంలో ఎక్కువగా అన్ని న్యూస్ ఛానెళ్లలో లైవ్ ఇస్తాయి. కానీ ఇప్పుడు ఏపీ అసెంబ్లీ లైవ్ కనిపించడం చాలా తక్కువగా కనిపిస్తుంది. ఎక్కువగా శాసనమండలి సమావేశాలు మాత్రమే ఫోకస్ అవుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం శాసనసభలో ప్రతిపక్షం లేకపోవడం. శాసనమండలిలో విపక్షం ఉండటమే. అందుకే శాసనమండలిలో చర్చలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరుగుతుంది. అసెంబ్లీ సమావేశాలు మాత్రం సజావుగానే సాగుతున్నా మామూలుగానే సాగిపోతున్నాయి. అందుకే దానిపై ప్రజల్లోనూ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గత ఎన్నికల్లో వైసీపీ కేవలం పదకొండు స్థానాల్లో మాత్రమే గెలిచింది. దీంతో తమకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు రామని వైసీపీ చెబుతుంది. పది శాతం సీట్లు వస్తేనే ప్రతిపక్ష హోదా దక్కుతుందని, పద్దెనిమిది సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పార్టీ అంటోంది. దీంతో వైసీపీ శాసనసభ్యులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ తో సహా శాసనసభ సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. దీంతో అసెంబ్లీలో ఉన్నది మూడు పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ సభ్యులు కూటమి ప్రభుత్వంలోని వారే కావడంతో అర్ధవంతమైన చర్చలు జరుగుతున్నాయి కానీ, ఆసక్తి లేదంటున్నారు. శాసనమండలిలో మాత్రం వైసీపీ బలంగా ఉంది. అందుకే శాసనమండలి సభ్యులు సమావేశాలకు హాజరవుతున్నారు. అక్కడ వాయిదా తీర్మానాలు ఇవ్వడం నుంచి ప్రజా సమస్యలపై చర్చించేందుకు శాసనమండలి వేదికగా మారింది. శాసనమండలి వైసీపీ పక్ష నేతగా బొత్స సత్యనారాయణ ఉన్నారు. దీంతో పాటు సభ్యులందరూ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ, ఫీజు రీ ఎంబర్స్ మెంట్, తల్లికి వందనం వంటి సమస్యలను ప్రస్తావిస్తున్నారు. దీంతో శాసనమండలిలో మంత్రులకు, వైసీపీ సభ్యులకు వాదన రసవత్తరంగా సాగుతోంది. శాసనసభకు కూడా వైసీపీ వచ్చి కనీసం వాయిదా తీర్మానాలు ఇచ్చి వాటిని తిరస్కరించిన తర్వాత వాకౌట్ చేసి వెళ్లిపోతే మంచిదన్న సూచనలు మేధావుల నుంచి వస్తున్నాయి.

# దసరా తర్వాత ఫీల్డ్ లోకి...

విజయవాడ, సెప్టెంబర్ 25, సీపీ అధినేత వైఎస్ జగన్ దసరాకు ముందు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది. ఈ మేరకు పార్టీ వర్గాలు జగన్ తీసుకునే నిర్ణయంపై ఆసక్తిగానూ, ఉత్కంఠగానూ ఎదురు చూస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించింది. వైఎస్ జగన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జప్రారంభం కావడంతో ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశముంది. గత పదిహేను నెలల నుంచి కూటమి ప్రభుత్వం వైఫల్యం, సూపర్ సిక్స్ హామీల అమలులో లొసుగులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ వంటి అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. . దీంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై కూడా వైసీపీ అధినేత వైఎస్ జగన్ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అయితే అన్నింటికంటే ముఖ్యమైనది జగన్ తో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీల రాజీనామాల విషయంలోనూ జగన్ ఈ సమావేశంలో చర్చించే అవకాశముందని అంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు శాసనసభకు రావడం లేదని కానీ జీతాలను తీసుకుంటున్నారని, స్పీకర్ దగ్గర నుంచి అందరూ విమర్శిస్తున్న నేపథ్యంలో జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయంటున్నారు. అయితే రాజీనామాలకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మాత్రం సిద్ధంగా లేరని కూడా ఒక వాదన నడుస్తుంది. ఎందుకంటే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీని ఉప ఎన్నికల్లో ఎదుర్కొనడం కష్టమవుతుందని, అందుకు పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ఉదాహరణ అని పలువురు నేతలు అంటున్నారు. మరొకవైపు జగన్ ఈ సమావేశంలో రాజీనామాల విషయంలో చర్చించే అవకాశముండదని సీనియర్ నేతలు చెబుతున్నారు. అది ప్రచారం మాత్రమేనని, అయితే ఆయన జనంలోకి వెళ్లేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవడానికే ఈ సమావేశాన్ని పెట్టారని అంటున్నారు. అందుకే అందరి అభిప్రాయాలను తెలుసుకోవడానికే ఈ సమావేశానికి వైసీపీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలను ఆహ్వానించార. సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని కోరినట్లు అంటున్నారు. రాష్ట్రంలో జగన్ పర్యటనపై ఈ సమావేశంలో క్లారిటీ వచ్చే అవకాశముందని చెబుతున్నారు.

# బీటెక్ రవికి పదవీ యోగం

కడప, సెప్టెంబర్ 25 కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. 2024 ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించింది టిడిపి కూటమి. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం పై దృష్టి సారించింది. ప్రజల నుంచి సానుకూలత ఉంది. ఇదే ఊపుతో 2029 ఎన్నికలకు వెళ్లాలని భావిస్తోంది కూటమి. అయితే ఎట్టి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపడకుండా చూడాలని చూస్తోంది. అందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తుంది. ముఖ్యంగా రాయలసీమలో వైసీపీ పటిష్టం కాకుండా చూడగలిగితే టిడిపి అనుకున్నది సాధించగలుగుతుంది. అందుకే బలమైన నేతలను రాయలసీమలో నిలబెట్టాలని చూస్తోంది. అందులో భాగంగా పులివెందులకు చెందిన బీటెక్ రవికి ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తోంది. ఇటీవల పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తన భార్యను గెలిపించుకోవడంలో కీలక పాత్ర పోషించారు బీటెక్ రవి.వైయస్ కుటుంబానికి వ్యతిరేకంగా నిలవడంలో బీటెక్ రవి(దూకుడుగా ఉంటారు. తొలిసారిగా 2011లో జరిగిన పులివెందుల ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు బీటెక్ రవి. 2017లో వైయస్ వివేకానంద రెడ్డి పై స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించారు. వైసిపి హయాంలో శాసనమండలిలో ఎమ్మెల్సీగా ఉన్న నారా లోకేష్ పై అధికార పార్టీ మాటల దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టారు బీటెక్ రవి. అలా నారా లోకేష్ కు దగ్గర అయ్యారు. ప్రతికూల పరిస్థితుల్లో సైతం పులివెందుల నియోజకవర్గంలో పట్టు బిగించారు. పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా చేయడంలో బీటెక్ రవి సక్సెస్ అయ్యారు.అయితే వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో ఇదే ఊపును కొనసాగించాలంటే బీటెక్ రవి లాంటి నేతకు కీలక పదవి ఇవ్వడం అనివార్యం గా మారింది. బీటెక్ రవిని ఎమ్మెల్సీగా చేసి.. తరువాత మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం నడుస్తోంది. ఇప్పటికే కడప జిల్లాకు చెందిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉన్నారు. మంత్రివర్గ విస్తరణలో ఆయనను తప్పించి అదే సామాజిక వర్గానికి చెందిన బిటెక్ రవికి అప్పగిస్తే బాగుంటుందన్న నిర్ణయానికి వచ్చారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి గట్టి షాక్ ఇవ్వొచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. త్వరలో భర్తీ అయ్యే ఎమ్మెల్సీ పదవుల్లో ఒకటి బీటెక్ రవికి ఖాయమని ప్రచారం జరుగుతోంది. బీటెక్ రవి మరింత దూకుడుగా ముందుకెళ్లే అవకాశం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో లోన ఆందోళన చెందుతోంది అందుకే. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# ఐదు నియోజకవర్గాలకే కోనసీమ

కాకినాడ, సెప్టెంబర్ 25,వైసీపీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగింది. ఈ పునర్విభజనతో ఏర్పడ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పుడు మరిన్ని మార్పులు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ముందు నుంచి మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల పరిధిలో కొంత భాగాన్ని తూర్పుగోదావరి జిల్లాలోను, కాకినాడ జిల్లాలోనూ కలపాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. తాజాగా ఏకంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలను తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో కలిపాలన్న డిమాండ్ ఊపందుకుంది.. దీనికనుగుణంగా కూటమి ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోండగా మొత్తం మీద అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మార్పులు ఖాయమనే సంకేతాలు గట్టిగానే ఉన్నాయి. మండటపేట నియోజకవర్గంలో పలు ప్రాంతాలన్నీ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురానికి అత్యంత దూరం. అయితే ఇక్కడ ప్రాంత ప్రజలు తమకు అత్యంత సమీపంలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోకి కలపాలన్న డిమాండ్ మొదటి నుంచి వినిపిస్తున్నారు. ఈ తరహా డిమాండ్ ముఖ్యంగా మండపేట నియోజకవర్గంలోని కేశవరం తదితర ప్రాంతాల్లో ఎక్కువగా వినిస్తోంది. ఆలమూరు మండల పరిధిలోకి వచ్చే బడుగువాని లంక ప్రాంతంలో కూడా ఈతరహా డిమాండ్ వినిపించింది.. ఇది కొత్తపేట నియోజకవర్గ పరిధిలోనిది గనుక ఆ అవకాశం లేదనే చెప్పాలి. అయితే ఇటు రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే పలు ప్రాంతాలన్నీ కాకినాడకు అత్యంత సమీపం.. ఈ ప్రాంతాలనుంచి కాకినాడ వెళ్లాలంటే కేవలం 5 నుంచి 10 కిలోమీటర్లు దూరం మాత్రమే. అయితే వీరంతా కూడా కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం రావాలంటే గౌతమి నదీపాయ దాటి రావాలి. లేదా పుదుచ్చేరి యానాం నుంచి అమలాపురం రావాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని పక్కజిల్లాలకు అత్యంత సమీపంలోని ప్రజలంతా ఈ డిమాండ్‌ను జిల్లాల పునర్విభజన నాటి నుంచి వినిపిస్తున్నారు.. ఇటువంటి ఇబ్బందుల ఉన్నందున ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోకి వచ్చే తాళ్ల రేవు మండలాన్ని కాకినాడ జిల్లాలోకి చేర్చారు. మూడు జిల్లాల్లో కేవలం ఈ ప్రాంతం మాత్రమే నియోజకవర్గంతో సంబంధం లేకుండా పక్క జిల్లాలోకి మార్చారు అధికారులు.జిల్లాల పునర్విభజనలో కోనసీమ జిల్లాను అమలాపురం పార్లమెంటు పరిధినే జిల్లాగా నిర్ధారించిన పరిస్థితి ఉంది. అమలాపురం పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఏడు నియోజకవర్గాలున్నాయి. అమలాపురం, ముమ్మిడివరం, కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు, రామచంద్రపురం, మండపేట.. ప్రస్తుతం రామచంద్రపురం కాకినాడ జిల్లాలో కలిపేందుకు ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూర్తి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటికే కాకినాడ జిల్లాలో కలపాలని డిమాండ్ చేస్తున్నవారికి తన సంఘీభావం కూడా తెలియజేశారంటున్నారు.. ఇదిలా ఉంటే మండపేట నియోజకవర్గాన్ని కూడా తూర్పుగోదావరి జిల్లాలోకి మార్చేందుకు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.. ఈయన కూడా అక్కడి ప్రజలకు త్వరలోనే ఈసమస్యకు పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది... కూటమి ప్రభుత్వం కొలువతీరాక జిల్లాల పునర్విభజనలోజరిగిన లోపాలన్నింటిని సవరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.. ఇందులోభాగంగా ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఇప్పటికే పలువురి నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనల్ని సేకరించింది. త్వరలోనే గత లోటుపాట్లను సవరించడంతోపాటు మరికొన్ని జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. ఇదే జరిగితే కోనసీమ ప్రాంతం చిక్కిపోయే పరిస్థితి తప్పదు.. అంటే కోనసీమ జిల్లా ఇకపై అయిదు నియోజకవర్గాలకే పరిమితం కానుంది.. రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలు పక్క జిల్లాల్లో కలిసిపోయే పరిస్థితి కారణం నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే కానీ కొన్ని ప్రాంతాలు పక్క జిల్లాల్లోకి కలిపే అవకాశం లేదు. అందుకే కోనసీమ జిల్లాను అయిదు నియోజకవర్గాలకే పరిమితం చేసి పార్లమెంటు పరిధిని మాత్రం కదిపే అవకాశం లేనందున దాన్ని అలానే కొనసాగిస్తారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

# ఉప్పాడలో ఏం జరుగుతోంది

రాజమండ్రి సెప్టెంబర్ 25, గోదావరి జిల్లాలో మత్స్యకారులు ఆందోళనతో ఉన్నారు. ముఖ్యంగా కాకినాడ ఉప్పాడ తీరంలో రసాయన వ్యర్థాలతో మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతోందని.. మత్స్య సంపద అంతరించి పోతుందనే భయంతో పెద్ద ఎత్తున ఆందోళన బాటపట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి లక్ష యాభై వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు కలుగజేసుకొని వారి ఆందోళనను విరమింప చేశారు. అయితే గోదావరి జిల్లాలో ఇలా మత్స్యకారులు రహదారుల పైకి రావడం ఆందోళన కలిగించింది.ఉప్పాడ నుంచి అద్దరిపేట వరకు సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. గతంలో అపారమైన మత్స్య సంపద చిక్కేది. కానీ ఇప్పుడు ఆశించిన స్థాయిలో చేపలు వలలు చిక్కడం లేదు. ఒకప్పుడు రాత్రి వేటకు వెళ్లి తెల్లారేసరికి వలలో కుప్పలు కుప్పలుగా చేపలు పడేవి. ఇప్పుడు చేపలు చిక్కకపోవడంతో మత్స్యకారులు ఉపాధికి దూరమయ్యారు. అయితే దీనంతటికీ కారణం తీరంలో ఉన్న రసాయన పరిశ్రమలేనని తెలుస్తోంది. భారీ ఔషధ తయారీ పరిశ్రమలు, ల్యాబ్లు తీర ప్రాంతంలో ఉన్నాయి. అవి విడిచి పెట్టే వ్యర్థాలతోనే సముద్రంలో నీటి రంగు మారిపోతోందని.. అందుకే చేపలు వలలకు చిక్కడం లేదని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు వలలో పడిన చేపలతో తమ కుటుంబాలు సుఖంగా జీవించేవని.. ఇప్పుడు ఉపాధి లేక అప్పులు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మత్స్యకారులు.అయితే తీర ప్రాంతం వెంబడి మత్స్యకారులు ఇప్పుడు రోడ్డు ఎక్కడంతో ఏదో ఉద్యమంలా మారే అవకాశం ఉంది. సమస్యను పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. సముద్రం విషం గా మారిందని.. మమ్మల్ని రక్షించేది ఎవరు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ సమస్యపై తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ సమస్యపై అధ్యయనానికి కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, ఫిషరీస్, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంతో పాటు జీవనోపాధి మెరుగుదల, వీరప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఈ కమిటీ దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ కమిటీ నివేదికల ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అయితే తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడ మత్స్యకార కుటుంబాలు చేపట్టిన నిరసనలు రెండో రోజు కూడా కొనసాగుతున్నాయి.

# వాళ్ల బలహీనతే...వీరి బలం

విశాఖపట్టణం, సెప్టెంబర్ 25, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపేసినందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెబుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శాసనమండలిలో అధికార పార్టీ తీర్మానం ఆమోదించింది. ఈ తీర్మానానికి వైఎస్ఆర్‌సీపీ మద్దతు పలికింది. ఇలా అనడం కన్నా మద్దతు పలకాల్సిన పరిస్థితిని తెలుగుదశం పార్టీ సృష్టించింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయాలు, ప్రకటనలు చేయలేని పరిస్థితుల్లో వైఎస్ఆర్‌సీపీ ఉంది. అందుకే ఈ తీర్మానాన్ని వ్యూహాత్మకంగా ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం లభించేలా చేశారు. దీని వల్ల వైఎస్ఆర్‌సీపీ రాజకీయంగా ఓ మంచి ఆయుధాన్ని కోల్పోయింది. భవిష్యత్ లో ఎప్పుడూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనే అంశంపై విమర్శలు చేయలేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది ఏపీలో కీలక రాజకీయ అంశం. స్టీల్ ప్లాంట్ ను గతంలో కేంద్రం ప్రైవేటీకరణ చేయడానికి వేగంగా నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికల తర్వాత మారిన పరిస్థితుల్లో... ఎన్డీఏలో నెంబర్ 2గా ఉన్న టీడీపీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని స్పష్టం చేసింది. టీడీపీ డిమాండ్ కారణంగా ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గింది. భారీగా ఆర్థిక సాయం ప్రకటించి ప్లాంట్ ను మళ్లీ గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉండదని కేంద్ర మంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చెబుతోంది. కానీ కార్మికుల్లో, ఇతర రాజకీయ పార్టీల్లో మాత్రం సందేహాలు అలాగే ఉన్నాయి. స్టీల్ ప్లాంట్ లో ఖర్చులు తగ్గించుకునేందుకు సిబ్బందిని తగ్గించడంతో పాటు వివిధ రకాల పొదుపు చర్యలు తీసుకుంటున్నారు. పలు విభాగాల్లో ప్రైవేటు సంస్థలకు బాధ్యతలు ఇస్తున్నారు. ఇవన్నీ ప్రైవేటీకరణ సంకేతాలేనని కాంగ్రెస్, వైసీపీ నేతలు విమర్శిస్తూ వస్తున్నారు. మండలిలలో ప్రైవేటీకరణ చేయనందుకు కేంద్రానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని వైసీపీ పక్ష నేతగా సమర్థించిన బొత్స సత్యనారాయణ కూ?డా ప్రైవేటీకరణ జరుగుతోందని అంటున్నారు. ఇటీవల ఓ రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా పాల్గొన్నారు. అలాంటి నేతకు శాసనమండలిలో తీర్మానానికి మద్దతివ్వాల్సిన పరిస్థితి కల్పించారు. ఇప్పుడు మండలిలో ప్రైవేటీకరణ జరగదని.. సంతోషం వ్యక్తం చేసి తీర్మానానికి మద్దతిచ్చి బయట ప్రైవేటీకరణ జరుగుతోందని రాజకీయం చేస్తే.. అందరూ ఆయన విశ్వసనీయతను ప్రశ్నిస్తారు. వైసీపీ అధినేత జగన్.. ఢిల్లీలో ఎన్డీఏకే బాసటగా ఉండాలనుకుంటున్నారు. ఏ బిల్లు పెట్టిన తనకు ఉన్న బలం మేరకు వైసీపీ ఎన్డీఏకు మద్దతు ఇస్తోంది. రాష్ట్రంలో ఎన్డీఏ ఉంది. రాష్ట్రంలో బీజేపీని ఏ మాత్రం విమర్శించడం లేదు. ఏపీలో ఉన్న ఎన్డీఏ కాని టీడీపీ అని..టీడీపీనే విమర్శిద్దామని ఆ పార్టీ నేత ధర్మాన ప్రసాదరావు ఇప్పటికే పిలుపునిచ్చారు. బీజేపీతో ఉన్న అవసరాలు, ఆ పార్టీని ధిక్కరిస్తే తనపై ఉన్న కేసుల అంశం ఊపందుకుంటుందన్న భయంతోనే జగన్ కేంద్రానికి మద్దతిస్తున్నారన్న అభిప్రాయం ఉంది. జగన్ ఉన్న పరిస్థితిని అడ్వాంటేజ్ గా తీసుకున్న టీడీపీ.. కేంద్రానికి ధన్యవాదాల తీర్మానం పెట్టి.. బొత్సతోనే మద్దతు ఇచ్చేలా చేసుకున్నారు. ఇకపై స్టీల్ ప్లాంట్ విషయంలో రాజకీయం చేసే అర్హతను వైసీపీ కోల్పోయినట్లయింది. బీజేపీని వ్యతిరేకించలేకపోతున్న వైసీపీ అధ్యక్షుడు జగన్ విధానాన్ని టీడీపీ అడ్వాంటేజ్ గా తీసుకుని.. రాజకీయంగా నిర్వీర్యం చేస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది

## అసెంబ్లీలో షిప్ బిల్డింగ్, షిప్ బ్రేకింగ్ యూనిట్ లపై పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానం

అమరావతి,సభ్యులు నడికుదిటి ఈశ్వరరావు, కామినేని శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ అడిగిన ప్రశ్నలకు మంత్రి బీసీ జనార్ధనరెడ్డి సమాధానం ఇచ్చారు.మంత్రి మాట్లాడెఉతూ కేంద్ర ప్రభుత్వం ? మారిటైమ్ బోర్డుల పరిశీలనలో షిప్ బిల్డింగ్ నిర్మాణం ప్రతిపాదన ఉంది. ప్రతీ 50 కి.మీ ఒక పోర్టు.. ఫిషింగ్ హర్బర్ వంటివి ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం. తీర ప్రాంతంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల పెంపుపై ప్రభుత్వం దృష్టిసారిస్తోంది. ఏ ప్రాంతంలో ఏ యూనిట్ పెడితే, లాభదాయకమనే విషయంలో కొన్ని సంస్థలతో ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నాం. షిఫ్ బిల్డింగ్, షిప్ బ్రేకింగ్ యూనిట్ అంశాల్లో సభ్యుల సూచనలు పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. ఫేజ్ 2 కింద ప్రస్తుతం 6 ఫిషింగ్ హర్బర్లు నిర్మాణంలో ఉన్నాయి. కేంద్రం ఒక్కొ ఫిషింగ్ హర్బర్ నిర్మాణానికి రూ. 361 కోట్లతో అనుమతులు ఇచ్చింది. అయితే ఆయా ప్రాంతాల్లో స్థానిక పరిస్థితుల్లో అంత మొత్తంతో నిర్మాణం చేపట్టడం లాభదాయకం కాదు. అందుకే బుడగట్లపాలెంలో 186 కోట్లతో అంచనా వేసి ఇప్పటికే డీపీఆర్ పూర్తి చేశాం.. త్వరలో దీనికి టెండర్లు కూడా పిలుస్తాం. ఇప్పటికే ఫేజ్ 1 లో ఫిషింగ్ హర్బర్ లకు సంబంధించి జువ్వలదిన్నె - 97%, నిజాంపట్నం - 81 %, మచిలీపట్నం - 70%, ఉప్పాడ - 83 % మేర పనులు పురోగతిలో ఉన్నాయి.. త్వరలో ఫిషింగ్ హర్బర్ లు అన్ని పూర్తి చేస్తామని అన్నారు.


# ఆవు పాలు, గేదె పాలు ఏవి మంచిదో తెలుసా...?



ఆవు పాలు మరియు గేదె పాలు రెండూ తమదైన ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. ఏది మంచిది అనే ప్రశ్నకు సమాధానం చెప్పడం కొంచెం కష్టమే. వ్యక్తిగత అవసరాలు, ఆరోగ్య పరిస్థితి మరియు ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది.ఆవు పాల లాభాలు:ఎముకలు మరియు దంతాల ఆరోగ్యానికి కాల్షియం చాలా ముఖ్యం. ఆవు పాలు కాల్షియం యొక్క అద్భుతమైన మూలం.శరీరం కణాల నిర్మాణానికి మరియు మరమ్మతుకు ప్రోటీన్ అవసరం. పాలు ప్రోటీన్ యొక్క మంచి మూలం.విటమిన్ డి, బి12, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఆవు పాలలో లభిస్తాయి.కొన్ని అధ్యయనాల ప్రకారం, పాలు తాగడం బరువు తగ్గడానికి సహాయపడుతుంది.పాలలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.” జున్ను పాలు తాగుతున్నారా..?”ఆవు పాల నష్టాలు:కొంతమందికి ల్యాక్టోస్ అనే చక్కెరను జీర్ణించుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. ఇలాంటి వారికి పాలు తాగడం వల్ల అజీర్తి, వాయువు, అతిసారం వంటి సమస్యలు వస్తాయి.పూర్తి కొవ్వు పాలలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. ఇది హృదయ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.కొన్ని పాలలో గర్భధారణ హార్మోన్లు ఉంటాయి. ఇవి కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణం కావచ్చు.కొంతమందికి పాల ప్రోటీన్లకు అలర్జీ ఉంటుంది.గేదె పాల లాభాలు మరియు నష్టాలుగేదె పాలు పోషకాలతో నిండి ఉన్నాయి మరియు వేలాది సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా వినియోగించబడుతున్నాయి. అయితే, ఇతర పాల వలె, గేదె పాలకు కూడా కొన్ని లాభాలు మరియు నష్టాలు ఉన్నాయి.గేదె పాల లాభాలు:గేదె పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యం, కండరాల అభివృద్ధి మరియు మొత్తం శరీర పనితీరుకు అవసరం. గేదె పాలలో ఉండే యాంటీబాడీలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.గేదె పాలలోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి మరియు కడుపు సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి.గేదె పాలలోని ప్రోటీన్ శరీరాన్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది.

# ఖాళీ కడుపుతో జీలకర్ర నీళ్లు తాగితే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..

వి జీలకర్ర నీళ్లు అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండే సహజ వైద్య పద్ధతి. జీలకర్రలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇది శరీరానికి మేలు చేస్తుంది. జీలకర్రని నీటిలో నానబెట్టడం ద్వారా వాటి పోషకాలు నీటిలో కలుస్తాయి, దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మంచి ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు: జీర్ణశక్తి మెరుగుదల: జీలకర్ర నీళ్లు



జీర్ణ వ్యవస్థకు సహాయపడుతుంది. ఇందులో ఉండే థైమోల్ అనే పదార్థం జీర్ణరసాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది, దీని వల్ల గ్యాస్ సమస్య, మలబద్ధకం మరియు మానసిక ఒత్తిడి తగ్గుతుంది. “నిత్యం యవ్వనంగా, అందంగా ఉండాలంటే ఇవి గుప్పెడు తినండి” బరువు తగ్గడం: జీలకర్ర నీళ్లు బరువు తగ్గడంలో సహాయపడే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ద్వారా మెటాబాలిజం వేగంగా పనిచేస్తుంది, ఇది కొవ్వు కరుగుదలలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్ల సమృద్ధి: “పరగడుపున నిమ్మరసం తేనె తాగుతున్నారా? ఒక్కక్షణం ఆగండి!” జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ని నాశనం చేస్తాయి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ల నివారణ: జీలకర్రలో యాంటీ మైక్రోబియల్ , యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. దీన్ని రోజూ తాగడం ద్వారా శరీరంలో ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ముఖ్యంగా గుండెకు, లివర్‌కు రక్షణ కల్పిస్తుంది. “చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!” ఇమ్యూనిటీ పెంపు: జీలకర్రలో ఐరన్, విటమిన్ సి ఉంటాయి, ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఇది శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుండి కాపాడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మొదలైన ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ప్రాధాన్యతా రంగాలకు భారీ కేటాయింపులు ।  చర్మానికి , జుట్టుకు మేలు: జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు చర్మం మరియు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. జీలకర్ర నీళ్లు తాగడం వల్ల చర్మం మెరుస్తూ ఆరోగ్యంగా మారుతుంది, జుట్టు ముడతలు రాకుండా ఆరోగ్యంగా పెరుగుతుంది. మధుమేహ నియంత్రణ: జీలకర్ర నీళ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది మధుమేహంతో బాధపడుతున్న వారికి సహాయపడవచ్చు. జీలకర్ర నీళ్లను ఎలా తాగాలి: జీలకర్ర నీళ్లను తయారు చేయడం చాలా సులభం. 1 టీస్పూన్ జీలకర్రను 1 గ్లాసు నీటిలో రాత్రి నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. ఈ విధంగా తాగడం వల్ల మీరు ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జీలకర్ర నీళ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. రోజూ తాగడమే కాకుండా వైద్యుల సూచనలను కూడా అనుసరించాలి.

# కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?

కొబ్బరి నీరు ప్రకృతిద్వారా అందించిన ఒక శుద్ధమైన, ఆరోగ్యకరమైన పానీయం. ఇది సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన పానీయం కావడంతో ఆరోగ్యానికి చాలా మంచిది. కొబ్బరి నీరులో కొద్దిగా ఉప్పు కలిపి తాగడం కూడా ఆరోగ్యపరంగా కొన్ని ప్రయోజనాలు కలిగి ఉంటుంది, కానీ కొన్నిసార్లు దానికి ప్రతికూల ఫలితాలు కూడా కలగవచ్చు. ప్రయోజనాలు: హైడ్రేషన్: కొబ్బరి నీరులో సహజసిద్ధమైన ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని తక్షణమే హైడ్రేట్ చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల శరీరం మరింత సమర్థవంతంగా నీటిని గ్రహిస్తుంది. ఇది



వ్యాయామం తరువాత లేదా గరిష్ట వేడిలో బయట ఉన్నప్పుడు శరీరంలో తేమను తిరిగి పొందడంలో సహాయపడుతుంది. “ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే కలిగే అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!” ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్: కొబ్బరి నీరులో ఉన్న పొటాషియం, సోడియం వంటి ఎలక్ట్రోలైట్స్ శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా సోడియం స్థాయిని మరింత పెంచుకోవడం సాధ్యమవుతుంది, ఇది నీటిని తక్కువగా విడిచిపెట్టేలా చేయడంలో సహకరిస్తుంది. ఎసిడిటీ తగ్గించడం: “అందం కోసం ముల్తానీ మట్టిని ముఖానికి అప్లై చేస్తున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.” కొబ్బరి నీరు త్రాగడం వల్ల ఆమ్లాన్ని తగ్గిస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం వల్ల ఇది మరింత సమర్థవంతంగా పని చేస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను తగ్గించడంలో సహకరిస్తుంది. జీర్ణ ప్రక్రియకు సహాయం: కొబ్బరి నీరు సహజంగా తేలికగా ఉండి జీర్ణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. కొద్దిగా ఉప్పు కలపడం ద్వారా జీర్ణక్రియను పెంపొందించుకోవచ్చు, ఇది ఆహారాన్ని సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.

# ప్లాస్టిక్ టిఫిన్ బాక్సుల్లో ఫుడ్ తింటున్నారా? ఎంత డేంజరో తెలుసా?

ప్లాస్టిక్ టిఫిన్ బాక్సలలో ఆహారం ఉంచి తినడం ఆరోగ్యంపై కొన్ని ప్రభావాలను చూపుతుందనే ఆందోళనలు ఉన్నాయి. ఆధునిక జీవనశైలిలో ఈ బాక్సలు సులభంగా అందుబాటులో ఉండడంతో, పిల్లల నుండి పెద్దల వరకు ప్రతిరోజూ వీటిని వాడుతున్నారు. అయితే, ప్లాస్టిక్ టిఫిన్ బాక్సలలో ఉన్న రసాయనాలు, వేడి చేయడం వంటివి ఆరోగ్యానికి కీడు కలిగించే అవకాశముంది. ముఖ్యంగా ప్లాస్టిక్ రసాయనాలు శరీరంలో చేరి, కొన్ని సందర్భాలలో క్యాన్సర్ వంటి వ్యాధులకు కారణం కావచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్లాస్టిక్‌లో ఉండే హానికర రసాయనాలు: బిస్ఫెనాల్-ఏ (ఃఖం): కొన్ని ప్లాస్టిక్‌లు బిస్ఫెనాల్-ఏ (ఃఖం) అనే రసాయనాన్ని కలిగి ఉంటాయి, ఇది శరీరంలోకి ప్రవేశించి హార్మోన్లను అసమతుల్యంగా మార్చే ప్రమాదం ఉంది. ఃఖం వంటి రసాయనాలు ఎండోక్రైన్ వ్యవస్థకు హానికరంగా ఉంటాయి. దీర్ఘకాలంలో ఇది కేన్సర్‌కు కూడా కారణం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. “చీర బిగుతుగా కట్టుకునే మహిళలకు షాకింగ్ న్యూస్!” ఫ్తాలేట్స్: ఫ్తాలేట్స్ అనే రసాయనాలు కూడా హార్మోన్లలో మార్పులు కలిగించవచ్చు. గుండె, పేగు, కేన్సర్ వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. వేడి చేయడం వల్ల కలిగే సమస్యలు: ప్లాస్టిక్ టిఫిన్ బాక్సలను వంట గదిలో వాడడం, లేదా మైక్రోవేవ్‌లో వేడి చేయడం వల్ల ప్లాస్టిక్‌లోని హానికర రసాయనాలు ఆహారంలోకి విడుదల కావచ్చు. ఈ రసాయనాలు శరీరంలోకి వెళ్లి తక్షణం సమస్యలు ఇవ్వకపోయినా, దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలను కలిగించే అవకాశం ఉంది. సున్నితమైన ప్లాస్టిక్: “ప్రమాదంలో మనిషి జీవితం: రోజుకు మనం ఎంత ప్లాస్టిక్ మింగుతున్నామో తెలుసా..? ” ప్రథమంగా, ప్రతి ప్లాస్టిక్ ఒకేలా తయారు కాలేదు. నాణ్యమైన, ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌లలో ఃఖం-ఫ్రీ టాగ్ ఉంటే, వీటిని ఉపయోగించడం మరింత సురక్షితం. కానీ, తక్కువ నాణ్యత గల ప్లాస్టిక్‌లు ఎక్కువగా వేడి చేయడం వల్ల కేన్సర్ ముప్పును పెంచుతాయని భావిస్తారు.



# అమ్మో.. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం తింటున్నారా?



ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం, భారతీయ వంటగదుల్లో చాలా సాధారణం. ఇది తక్కువ సమయంలో ఆహారాన్ని రుచికరంగా, సమర్థవంతంగా తయారు చేయడంలో సహాయపడుతుంది. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం ఆరోగ్యానికి ఎంతవరకు మంచిదో అనే ప్రశ్నకు సంబంధించి కొన్ని ఆరోగ్యపరమైన పాయింట్లు మరియు చర్చలు ఉన్నాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో ప్రయోజనాలు: పోషకాల ప్రిజర్వేషన్: ప్రెషర్ కుక్కర్‌తో ఆహారాన్ని త్వరగా వండుతారు కాబట్టి ఇందులోని పోషకాలు బాగా కాపాడబడతాయి. సాధారణ వంటల్లో ఎక్కువ కాలం పైనుంచి తక్కువ ఉష్ణోగ్రతలో వండడం వల్ల అనేక పోషకాలు నశించే అవకాశం ఉంది. కానీ ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు తక్కువ సమయంలో ఆహారం ఉడికిపోవడంతో పోషకాలు మరింత ప్రిజర్వ్ అవుతాయి. “జినీఎజీబినీ ఔవలిబ: మీడియాకు గట్టిగా ఇచ్చిపడేసిన జొమాటో అఝా.. ఫ్యూచర్ డేటెట్ ఫుడ్‌పై క్లారిటీ” ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు: వేడి, గాలి తగలకుండా వేగంగా ఉడికించడం వల్ల విటమిన్ సి, బి విటమిన్లు, మరియు ఫైబర్ పోకుండానే ఉంటాయి. సలాడ్లు, కూరగాయలు, మరియు కాయధాన్యాలు ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు వాటిలోని ఖనిజాలు ఎక్కువగా కాపాడబడతాయి. సమయం మరియు ఇంధన ఆదా: “ఊఎటవతీజీఎజీట: వామ్మో బొద్దింకలు.. రెస్టారెంట్లలో దారుణ పరిస్థితులు..!” ప్రెషర్ కుక్కర్ తక్కువ సమయంలోనే ఎక్కువ ఆహారాన్ని వండే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఇది గ్యాస్ లేదా విద్యుత్ పొదుపుకు కారణం అవుతుంది. ఈ విధానం వేగంగా కాయధాన్యాలు, మాంసాలు, కూరలు, వంటకాలు వండుకోవడానికి చాలా సులభమైనది. చెడు బాక్టీరియా నివారణ: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతలో వంట చేయడం వల్ల ఆహారంలో ఉండే హానికరమైన బాక్టీరియాను తక్షణం నాశనం చేస్తుంది. ఇలా చేయడం ద్వారా ఆహారం సురక్షితంగా ఉంటుందని భావించవచ్చు. “ఉదయాన్నే నానబెట్టిన గింజలు ఎందుకు తినాలి? శరీరంలో కలిగే మార్పులు ఏమిటి?” ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారంలో నష్టాలు: పోషక లోపం: ప్రెషర్ కుక్కర్ ఎక్కువ ఉష్ణోగ్రతను ఉపయోగించే కారణంగా కొన్నిసార్లు కొంతమేరకు పోషకాలు నశించే అవకాశం ఉంది. ముఖ్యంగా విటమిన్ సి, బి విటమిన్లు వంటివి అధిక వేడికి సున్నితంగా ఉండటంతో అవి కొంత పోవచ్చు. కార్బనేట్ ఉత్పత్తి: కొన్ని పరిశోధనల ప్రకారం, ప్రెషర్ కుక్కర్‌లో అధిక వేడిలో వండిన ఆహారంలో కార్బనేట్ అనేది ఏర్పడవచ్చు. ఈ కార్బనేట్స్ ఎక్కువగా ఉండడం ఆరోగ్యానికి హానికరం కావచ్చని అంటున్నారు, కానీ దీనిపై ఇంకా పూర్తి స్థాయి పరిశోధన అవసరం. సహజ రుచులు నశించడం: ంటలవతీబితిబవఎవనిబి కొన్ని కూరగాయలు, కాయధాన్యాలు ఉడికినపుడు వాటి సహజ రుచులు ప్రెషర్ కుక్కర్‌లో నశించవచ్చు. ఈ రసాలు పోవడం వల్ల ఆహారం యొక్క సహజ రుచులు కొంచెం తగ్గిపోవచ్చు. అధిక వేడి, ఒత్తిడితో ఆహారం పాచిపోవడం: అధిక వేడి మరియు ఒత్తిడి కారణంగా ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం కొన్నిసార్లు పాచిపోవడం లేదా కఠినంగా మారిపోవచ్చు. ఉదాహరణకు, కూరగాయలు లేదా కాయధాన్యాలు ఎక్కువగా వండితే దాని ఫైబర్ కఠినతరం కావచ్చు, ఇది జీర్ణం కావడం కష్టమవుతుంది. అధిక ఒత్తిడి వల్ల పోషకాల నష్టం: కొన్ని సున్నితమైన పోషకాలు అధిక ఒత్తిడిలో ప్రిజర్వ్ చేయడం కష్టమైన పని, ఎందుకంటే అవి సులభంగా విరుగుడతాయి. ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం మితంగా వాడితే ఆరోగ్యానికి మంచిదేనని చెప్పొచ్చు. అయితే, సున్నితమైన పోషకాలు, ప్రత్యేకంగా కొందరు ప్రజల ఆరోగ్య అవసరాల నిమిత్తం, మరికొన్ని వంటకాలను సన్నని వేడి మీద వండడం ఉత్తమం.




# సినిమా



# బేబీబంప్‌తో కత్రినా కైఫ్



బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.




# పవన్, చిరు కాంబోలో మూవీ

## రామ్‌గోపాల్ వర్మ ఆసక్తికర పోస్ట్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.



# మోడీ స్ఫూర్తిదాయక నేత: జాన్వీకపూర్



భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.




# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

## 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిరు ఎమోషన్



తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్లలో వేయండి.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల(విజయసారథి):ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల పట్టణం దేవనగర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ (ఎస్సీ) బాలుర వసతి గృహం-1లో “ఏక్ దిన్...ఏక్ గంట...ఏక్ సాత్” స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ? 2025లో భాగంగా జిల్లా వ్యాప్తంగా శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వసతి గృహ ప్రాంగణాన్ని శుభ్రపరచి విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించామని తెలిపారు. జిల్లాలో సోషల్ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ కలిపి మొత్తం 108 ఉన్నాయని, వీటన్నిటిలో కూడా ఇలాంటి శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య రక్షణ సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా శానిటేషన్ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం ఒక గంట సమయం కేటాయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని చెప్పారు. అలాగే కొంతమంది తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్లపై వేస్తున్నారని, అది మంచిపద్ధతి కాదని, అందరూ చెత్తను ఖచ్చితంగా డస్ట్‌బిన్లలో వేసే అలవాటు చేసుకోవాలని సూచించారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో వాడుక ఎరువులుగా మార్చి రైతులకు అందజేస్తామని, కాబట్టి ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అనంతరం వసతి గృహంలోని గదులను శుభ్రం చేయడం, వంట పాత్రలు, రేషన్ సరుకులు, టాయిలెట్లను పరిశీలించి ముమ్మర పారిశుద్ధ కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు సిబ్బందితో పరిశుభ్రం చేయించారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, వసతి గృహ వార్డెన్లు, మున్సిపల్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ నటించినఓజిమూవీ విడుదల సందర్భంగాఅభిమానుల సంబరాలు



కిర్లంపూడి(విజయసారథి):పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నటించిన ఓజి మూవీ విడుదల సందర్భంగా బుధవారం రాత్రి కిర్లంపూడి లో సూర్యారామ థియేటర్ వద్ద పండగ వాతావరణం నెలకొంది. జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, చదలవాడ బాబి ఆధ్వర్యంలో పవన్ అభిమానులు జనసైనికులు భారీ కేక్ ను కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఓ జి, ఓజి అంటూ అభిమానులు తన అభిమాను హీరో కి ముందు గా శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఓజీ కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగిందిమూవీ ఇండస్ట్రీ రికార్డ్స్ బ్రేక్ చేస్తదాని అన్నారు.ఈ కార్యక్రమం లో కిర్లంపూడి మాజీ సొసైటీ అధ్యక్షులు చదలవాడ బాబీ, ఎల్లపు దొరబాబు, కిర్లంపూడి మండల అధ్యక్షుడు గంధం ప్రభాకర్, జనసేన నాయకులు వెలుగు జనసేన నాయకులు ఎలుబండి శివ, కిర్లంపూడి మండల ఐటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ,శేఖర్,నాగబోయిన శివ, చిక్కల భగవన్, బోండా నంది బాబు జగ్గంపేట నియోజకవర్గం జనసైనికులు, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలు, మారిన ధరలపై వినియోగదారులకు అవగాహన

- డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సమావేశంలో జేసీ మయూర్ అశోక్.



విశాఖపట్టణం(విజయసారథి):జీఎస్టీ సంస్కరణలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, మారిన ధరలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సూచించారు. ఈ మేరకు గురువారం డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులతో కలెక్టరేట్ వీసీ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతు బజార్లు, రేషన్ దుకాణాలు, ఆర్టీసీ, ఆర్టీవో, ఏపీఈపీడీసీఎల్, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల పరిధిలో చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. సభ్యుల నుంచి అధికారుల నుంచి వివిధ అంశాలపై సలహాలు, సూచనలు స్వీకరించి పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. జీఎస్టీ సంస్కరణలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు ఉండాలని, వాటిపై పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. అధికారులు, వినియోగదారుల సంక్షేమ సంఘాలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని హితవు పలికారు. నిబంధనల ఉల్లంఘన జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, సివిల్ సప్లైస్ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల అరెస్ట్.. కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ధ్వజం



హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్న అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వంకర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? గుర్తింపు లేదా? ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా? ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుంది అని దుయ్యబట్టారు.అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీచర్ల వేతనాన్నిరూ.7,800లకు, అంగన్ వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు ఒక గంట సమయం కేటాయించాలి

ఇన్చార్జ్ ఎంపీడీఓ సత్యప్రసాద్



కిర్లంపూడి(విజయసారథి): ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ రోజుకి ఒక గంట సమయం కేటాయించాలని కిర్లంపూడి మండలం ఇంచార్జ్ ఎంపీడీఓ సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలంలో గురువారం అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో”ఏక్ అవర్ ఏక్ దిన్, ఏక్ సాత్” అనే కార్యక్రమంలో భాగంగా 19 గ్రామ పంచాయతీలలో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని ఒక గంట శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి సంత మార్కెట్ యార్డ్ లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీఓ సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతను వివరించడమే కాకుండా, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్టీఆర్ రమేష్ బాబు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చిన్నబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కాళ్ళ వెంకటేష్,గుడాల రాంబాబు, మండల పరిషత్ కార్యాలయం ఎ ఓ,ఎన్.ఎం.కె.జి ప్రసాద్, యు ఆర్ బి ఆచారి, పంచాయతీ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాలు తగ్గేలా.. పరివర్తన కలిగేలా ఏఐ సాయంతో ట్రాఫిక్ నిర్వహణ

భవిష్యత్తు కార్యాచరణపై జిల్లా కలెక్టర్, సీపీలతో కలిసి సమీక్షించిన ఎంపీ శ్రీభరత్
భాగస్వామ్యమైన వివిధ సాంకేతిక సంస్థల ప్రతినిధులు, జీవీఎంసీ అధికారులు

.విశాఖపట్టణం(విజయసారథి):ఇటు పర్యాటకంగా.. అటు ఆర్థికంగా దినదిన వర్ధమానంగా ఎదుగుతున్న విశాఖ మహా నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ సులభమైన పద్ధతుల ద్వారా సాగాలని, ప్రజల రాకపోకలు.. ప్రయాణాలు ప్రశాంత వాతావరణంలో సాగాల్సి ఉందని, దీనికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన పరిష్కారం కనుగొనాల్సి ఉందని స్థానిక ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించినట్లయితే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, నిర్వహణ కూడా సులభతరమవుతుందని అభిప్రాయపడ్డారు. విశాఖపట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణ, నిబంధనల ఉల్లంఘన, అపరాధ రుసుం విధింపు, వసూళ్లు, ప్రజల పరివర్తన తదితర అంశాలపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జీవీఎంసీ అధికారులు, వివిధ సాంకేతిక సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంపీ మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై ఆయన అభిప్రాయాలను వెల్లడించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీలు పలు అంశాలపై వారి అభిప్రాయాలను వెల్లడిస్తూ, సూచనలు అందజేశారు.ఏఏఈ క్రమంలో బృహస్పతి, అవిరోస్, ఆర్కడిస్, నయన్ అనే సాంకేతిక సంస్థల ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు చేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఇండోర్, లక్నో, ఢిల్లీ ఇతర నగరాల్లో అవలంబిస్తున్న సాంకేతిక విధానాల గురించి తెలియజేశారు. సాంకేతిక సహాయంతో ఏ విధంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి వచ్చు, నిబంధనలు ఉల్లంఘించిన ఘటనలను ఏ విధంగా నమోదు చేయవచ్చు తదితర అంశాలపై ఇటీవల చేపట్టిన




పైలెట్ ప్రాజెక్టు నమూనాలను వివరించారు. నగరంలో ఎయిర్ పోర్టు రోడ్డు, ఆర్కే బీచ్, బిర్లా జంక్షన్, పంజాబీ హోటల్, ఆర్ ఒబి జంక్షన్లలో సేకరించి నమూనాలను ప్రదర్శించారు. విశాఖలో భవిష్యత్తు ట్రాఫిక్ సమస్య, సిగ్నలింగ్ వ్యవస్థ అనుసంధానం, డ్యాష్ బోర్డు నిర్వహణ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ అలెర్ట్స్, పార్కింగ్ రూల్స్ తదితర అంశాలపై విపులంగా ప్రజెంటేషన్ చేశారు.అక్టోబర్ చివరి నాటికి టెండర్ల ప్రక్రియ...అనంతరం ఎంపీ మాట్లాడుతూ సాంకేతిక సహాయాన్ని సమృద్ధిగా వినియోగించినట్లయితే ప్రమాదాలు తగ్గటంతో పాటు, ప్రజల్లో పరివర్తన కూడా కలుగుతుందని, నిబంధనల ఉల్లంఘన తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలు సులభంగా ప్రయాణాలు సాగించేలా ఆధునిక పద్ధతులు ఉండాలని, ఆ దిశగా అధికారులు, సాంకేతిక నిపుణులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశానికి హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ విశాఖపట్టణం నగరానికి తగిన విధంగా సాఫ్టవేర్ ను రూపొందించాలని, ప్రజల అవసరాలకు తగ్గట్టు, ట్రాఫిక్ నియంత్రణకు సరైన పరిష్కార మార్గాలను చూపే సంస్థ సేవలను వినియోగించుకునేందుకు విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అక్టోబర్ తొలి వారంలో జీవీఎంసీ నుంచి ఆర్.ఎఫ్.పి.(రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) సిద్ధం చేయాలని వాటిని సాంకేతిక సంస్థలకు పంపించాలని సూచించారు. ఆర్.ఎఫ్.పి.లను క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు, సలహాలు అందజేయాలని ఆయా సంస్థల ప్రతినిధులకు చెప్పారు. అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలు పూర్తయితే అక్టోబర్ చివరి నాటికి టెండర్లను పిలవాలని జీవీఎంసీ అధికారులకు ఎంపీ సూచించారు. జిల్లా కలెక్టర్, సీపీ వివిధ అంశాలపై సూచనలు చేసి, అభిప్రాయాలను వెల్లడించారు.

# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

మెదటిపేజీ తరువాయి...

ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకు రారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంతమంది సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్ లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకు వెళ్లారు.... ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలని అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు. అందుకనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

# గంజాపై పటిష్ట చర్యలు.. తగ్గేదేలే అన్న హోంమంత్రి

అమరావతి, సెప్టెంబర్ 25: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. గతంలో పోలీసులను అతిగా ఉపయోగించడం జరిగిందని.. దానికి నిదర్శనమే 151 నుంచి 11 సీట్లకు జగన్ మోహన్ రెడ్డి పడిపోయారని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తోపాటు పలువురుపై పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు.గతంలో విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. అప్పట్లో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకీ గంజాయి చేరిపోయిందన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమే అని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు.జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు. మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సంబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత ఐదేళ్లు మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, చైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి.. ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారు.జగన్ ఓ ఆర్గనైజ్డ్ క్రిమినల్..ఫోరెన్సిక్ కేసులు 25వేలు పెండింగ్‌లో ఉంటే కూటమి వచ్చాక వాటిని 1600కి తగ్గించగలిగామని తెలిపారు. ఇప్పుడు కన్విక్షన్ రేటు కూడా పెరిగిందన్నారు. సోషల్ మీడియా ఎంత మంచికి ఉపయోగించినా ఇప్పుడు చెడుకూ ఉపయోగిస్తున్నారని అన్నారు. జగన్ ఓ ఆర్గనైజ్డ్ క్రిమినల్ అని సాక్షాత్తూ చంద్రబాబు చెప్పారన్నారు.



## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ109వ జయంతి కార్యక్రమం

కాకినాడ(విజయసారథి):కిర్లంపూడి మండలం బిజెపి కార్యాలయంలో మండలం అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా,ఉపాధ్యాయ పోటోకు పూలమాల వేసి,ఘన నివాళిల అర్పించండం జరిగింది. మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు మాట్లాడుతూ,1916 సెప్టెంబర్ 25 జన్మించిన ఏకాత్మతా మానవతా వాద దీన్ దయాల్ ఉపాధ్యాయ,ప్రతి మానవుడు శరీరం, మనస్సు,తెలివి తేటలు,ఆత్మ



యొక్క ఏకకాల సమగ్ర సూచించే,సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని దీన్ దయాళ్ రూపొందించారు.భారత దేశం ఒక స్వతంత్ర స్వాలంబన దేశంగా ఉండాలని భావించేవారు. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సౌమ్యవాదం, కమ్యూనిజం,పెట్టుబడి వారి విధానం వంటి పాశ్చాత్య భావనలు పై భారత దేశం ఆధారపడకూడదని పేర్కొన్నారు,భారతీయ జన్ సంఘ్ కు సిద్ధాంతాలు లేవన్నవారి వారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.జన్ సంఘ్ పార్టీ,భారతీయ జనతా పార్టీ కు మూలకర్త అయినా ఉపాధ్యాయ సేవాలను కొనియాడతూ, చర్చించికుంటూ,హర్షం వక్తం చేయడం జరిగింది. జయంతి సందర్భంగా కిర్లంపూడి గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషంట్ లకు, స్టాప్ కి ఫ్రూట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం బిజెపి నాయకులు ప్రధాన కార్యదర్శులు కంట కాశీ విశ్వనాథం, ఐ వి వి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు బుద్ధ పెద్దకాపు, పెంటకోట సత్యనారాయణ, కోనేటి శ్రీనివాసరావు, బిజెపి సీనియర్ నాయకులు సింగిల్ దేవ్ సత్తిరాజు, మారిశెట్టి త్రిమూర్తులు, శరకణం కన్నారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు మార్పులు,చేర్పులు ఉంటాయి

### క్రొత్త పోలింగ్ స్టేషన్ ల పై సూచనలు ఇవ్వండి

### జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు(విజయసారథి):ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు మార్పులు,చేర్పులు ఉంటాయి అని , క్రొత్త పోలింగ్ స్టేషన్ ల పై సూచనలు ఇవ్వండి అని రాజకీయ పార్టీ ప్రతినిధులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఏ.సిరి కోరారు. గురువారం సాయంకాలం కలెక్టర్ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాన్ని జిల్లా ఎలక్షన్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు మరియు తొలగింపు వంటి విషయాలపై సూచనలు ఇవ్వడానికి రాజకీయ పార్టీల తరఫున బూతు లెవల్ ఏజెంట్లు ఉండాలని వారిని వెంటనే ఏర్పాటు చేసుకుని వారికి తమ పార్టీ తరపున గుర్తింపు కార్డును ఇచ్చి ఆ లిస్టును ఎలక్షన్ అధికారులకు ఇవ్వవలసిందిగా పార్టీ ప్రతినిధులను కోరారు.జిల్లా లో క్రొత్తగా 237 పోలింగ్ స్టేషన్ ఏర్పాటు అవసరమైనదని కావున వాటిపై సూచనలు ఇవ్వాలని రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎలక్షన్ అధికారి కోరారు. గతంలో ఒక పోలింగ్ స్టేషన్ కు ఓటర్లు 1500 ఉండేవారని ఇప్పుడు వచ్చిన నియమ నిబంధన మేరకు 1200కు కుదించి మిగిలిన వారిని పక్కనే ఉన్న పోలింగ్ స్టేషన్ కు జత చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విషయంలో ఎన్నికల నియామాలని అనుసరించడం జరుగుతుందని తెలిపారు. క్రొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్ ల వివరాలు వెంటనే విజయవాడ ఎన్నికల అధికారికి పంపవలసిందిగా ఎన్నికల సెల్ సూపరిండెంట్ మురళిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ ఫారం 6,7, 8 సంబంధించి మొత్తం 976 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలో క్లియర్ చేస్తామని తెలియజేశారు. వీటికి రాజకీయ పార్టీల తరఫున ఉండే బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా సహకరించాలని తెలియజేశారు. జూనియర్ కాలేజీ లోని విద్యార్థులను క్రొత్త ఓటర్లు గా నమోదు చేసుకునే చర్యలు చేపడతామని డిఆర్ఓ తెలియజేశారు.కలెక్టర్ ఛాంబర్ లో జరిగిన ఈ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశానికి డిఆర్ఓ వెంకటనారాయణమ్మ ,బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్ట్రిక్ట్ ఇంచార్జ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్.వి. ప్రసాద్, జనసేన పార్టీ తరఫున తల్లా మంజునాథ్ ( డైరెక్టర్ , వాల్మీకి కార్పొరేషన్), బిజెపి పార్టీ తరఫున పి.టి.సాయి ప్రదీప్ మరియు కె. వెంకటేశ్వర్లు,ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ మురళి హాజరయ్యారు.


# కడప విమానాశ్రయ అభివృద్ధికి చర్యలు

### అన్నిరకాల భద్రతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### కడప ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన పనుల పురోగతిపై సమీక్షా సమావేశం

కడప(విజయసారథి):కడప విమానాశ్రయ అభివృద్ధిలో బాగంగా నిబంధనలకు లోబడి..కడప ఎయిర్ పోర్ట్ నూతన భవన నిర్మాణ పనులను చేపట్టేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, తోకలిసి కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్, ఏరోడ్రమ్ కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సేఫ్టీ, సెక్యూరిటీ కు సంబంధించిన పలు విషయాలను, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలను కల్పించడంలో భాగంగా నిరంతర నీటి సదుపాయం, మెరుగైన రోడ్లను ఏర్పాటు చేస్తూ విమానాశ్రయ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై కమిటీ చర్చించింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్‌డబి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందన్నారు. పర్యావరణ, అటవీశాఖ అనుమతులను పరిశీలించి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు.. అవసరమైన అన్ని రకాల చర్యలను చేపట్టనున్నట్లు తెలిపారు. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం



జరుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశు భ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. విమానాశ్రయంలో ప్రజలకు మరిన్ని సౌకర్యాలను కల్పించాలని, విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విమానాశ్రయ ప్రాంగణంలో భద్రతా భద్రతా చర్యలను పెంపొందించాలని, చుట్టుపక్కల ఎటువంటి చెత్త లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కో–ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించుకుని ఎయిర్ పోర్టు పరిసరాల్లో ఎలాంటి అనధికారిక చర్యలు కానీ, భద్రతకు భంగం వాటిల్లే సంఘటనలు కానీ, నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే చర్యలు కానీ చోటు చేసుకోకుండా రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో నూతన డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విమానాశ్రయం డైరెక్టర్, కమిటీ కన్వీనర్ సుజిత్ కుమార్ పొద్దర్,మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ రమణ, అగ్నిమాపక అధికారి ధర్మారావు, ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్,తిరుమల మురగన్,ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ కు సాదర వీడ్కోలు



రేణిగుంట(విజయసారథి): శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి దర్శనం అనంతరం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న గౌరవ భారత ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ గారికి సాదర వీడ్కోలు లభించింది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, ఆ.ప్ర. రాష్ట్ర దేవాదాయ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, ఎం హరి జవహర్ లాల్ ఎక్స్ అఫీషియో సెక్రెటరీ రెవెన్యూ, (ఎండోమెంట్ ),డీఐజీ షిమోషి బాజీ పాల్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తదితర అధికారులు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తాం

### పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్

### రాష్ట్ర వ్యాప్తంగా రూల్స్‌కు విరుద్ధంగా ఇచ్చిన అనుమతులపై సమీక్షిస్తున్నాం



అమరావతి/కర్నూలు(విజయసారథి):బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలోని గొల్లపిల్లి, మెట్టవలస, పనుకువలస, జి. సీతారామపురం, విజయరామాపురం గ్రామాల్లో 1149 ఎకరాలు, 81 సెంట్ల విస్తీర్ణంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను ఏపీఐఐసీ అభివృద్ధి చేసిందన్నారు. ప్రస్తుతం 281 ఎకరాల 22 సెంట్ల విస్తీర్ణంలో 127 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అవసరమైన విధంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఎం.ఎస్.ఎంఈ పార్కు ఏర్పాటుచేస్తామన్నారు. విజయనగరం జిల్లాలోని బొబ్బిలి, కోటక్కిలో 20 ఎకరాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. దీనివల్ల స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. త్వరలోనే బొబ్బిలి గ్రోత్ సెంటర్‌ను విజిట్ చేస్తామన్నారు. అక్కడ పరిస్థితిలు క్షేత్ర స్థాయిలో చూసి పరిశ్రమలు వచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకంటే ముందు దీనిపై రివ్యూ చేస్తామని మంత్రి టి.జి భరత్ సభలో తెలిపారు.ఇక పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నవారు డీపీఆర్‌కు అనుగుణంగా లేకపోతే అలాంటి వాటిపై ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. నిబంధనలు పక్కనపెట్టి గత ప్రభుత్వంలో ఎకరం 10 లక్షలకే ఇచ్చారని సభ్యులు చెబుతున్నారని.. అలాంటి వాటిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిని క్యాన్సిల్ చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నవాటిని పరిశీలిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వంలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు ఉండదన్నారు. ఇక బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలు పెట్టేందుకు తగిన నీటి వసతిపై అధ్యయనం చేస్తామన్నారు. అక్కడి పరిస్థితిని పరిశీలించి పరిశ్రమలకు కావాల్సిన విధంగా అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇండస్ట్రియల్ పాలసీలు రూపొందించే విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఎంతో అధ్యయనం చేశామన్నారు. ప్రభుత్వం తరుపున మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ విషయంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. పరిశ్రమలు రావడం వల్ల వచ్చే ఉద్యోగావకాశాలపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నామన్నారు. పరిశ్రమలకు ఎక్కువ ధరకు భూములు ఇస్తున్నారన్న అంశంపై మంత్రి క్లారిటీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భూముల రేట్లు నిర్ణయించడం జరుగుతుందన్నారు.

## మండలిలో దుమారం.. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై ఆగ్రహం..

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ శాసన మండలి వర్షాకాల సమావేశాలు వాడివేడిగా జరుగుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. తాజాగా వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ వ్యాఖ్యలపై మండలిలో దుమారం రేగింది. సీఎం చంద్రబాబు నాయుడును ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కుప్పం ఎమ్మెల్యే అని సంబోధించారు రమేష్ యాదవ్ వ్యాఖ్యల కారణంగా టీడీపీ సభ్యులు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సీఎం చంద్రబాబు గురించి అగౌరవంగా మాట్లాడిన వైసీపీ సభ్యులతో క్షమాపణలు చెప్పించాలని మంత్రులు డిమాండ్ చేశారు

# జిఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించండి

### మాసాంతపు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

.నంద్యాల(విజయసారథి):జిల్లాలో జిఎస్టీ 2.0 సూపర్ జిఎస్టీ ? సూపర్ సేవింగ్స్ సంస్కరణలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెప్టెంబర్ 22వ తేది నుండి అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఎంత మేర లాభం చేకూరుస్తున్నాయో తెలియజేయడం కోసం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో ప్రముఖ కూడళ్ల వద్ద, మండల స్థాయిలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జిఎస్టీ పురోగతి కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో జిల్లా జిఎస్టీ ఛాంపియన్‌గా (నోడల్ అధికారి) జాయింట్ కలెక్టర్, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులు, డివిజన్ వారీగా ఆర్డీవోలు, మండల వారీగా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వాణిజ్య పన్నుల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బందిని నోడల్ అధికారులుగా నియమించినట్లు కలెక్టర్ వివరించారు.మొదటి వారం సెప్టెంబరు 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ స్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్, ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలన్నారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జిఎస్టీ 2.0 పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్ జిఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై మండల స్థాయి




అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ ? సూపర్ సేవింగ్స్) సంస్కరణలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్, వాణిజ్య పన్నుల శాఖ సహాయ కమిషనర్లు (నంద్యాల డివిజన్) లక్ష్మీనాయక్, హర్ష చందన, డిప్యూటీ సహాయ కమిషనర్లు భువనేశ్వరి, సునీత రెడ్డి, సుదర్శన్, వాణిజ్య పన్నుల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com